క్లుప్తంగా

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న కందుల సంధ్యారాణి

పాలకుర్తి: మండలంలోని కుక్కలగూడుర్ గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో నల్లపు అవినాష్, బడుగు సాగర్, కుదిరె సాగర్ మృతిచెందారు. వారి కుటుంబాలకు శుక్రవారం ఆర్థికసాయం అందజేశారు. ముగ్గురు యువకులు పెరిక కులస్తులు కావడంతో రాష్ట్ర పెరిక కులసంక్షేమ సేవాసమితి తరఫున రూ.51వేలు, కుక్కలగూడురు గ్రామానికి చెందిన ఎన్నారై పోతురాజుల రాధాకిషన్ రూ.10వేలు అందించారు. వాటిలో అవినాష్ కుటుంబానికి రూ.25వేలు, మిగిలిన ఇద్దరు యువకుల కుటుంబాలకు రూ.18వేల చొప్పున మొత్తం రూ.61వేలు బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి చేతుల మీదుగా అందజేశారు. బోడకుంట సత్తయ్య, బీయాల విఠల్, తిరుపతి, గోపు రామయ్య, పత్తిపాక సుధాకర్, జలేందర్, మల్లయ్య, హరీశ్, అంజి పాల్గొన్నారు.

ఘనంగా కుంకుమ పూజ



కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ 18వ డివిజన్ అల్లూరు గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీభూలక్ష్మి, శ్రీలక్ష్మి సహిత బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం శ్రీలక్ష్మి, భూలక్ష్మి, బొడ్రాయి యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠాపన నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

కనుల పండువగా అయ్యప్ప పడిపూజ



జూలపల్లి: మండలంలోని తేలుకుంటలో శుక్రవారం అయ్యప్ప దీక్ష మాలధారణ స్వాములు కనుల పండువగా అయ్యప్ప పడిపూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారికి భక్తుల భజన కార్యక్రమం, పూజలో నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నల్ల మనోహర్‌రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

వైభవంగా గణపతి సహస్రాభిషేకం

మంథని: మంథనిలోని మహా గణపతి ఆలయంలో శుక్రవారం సహస్రాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దత్త నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణపతి అభిషేకం నిర్వహించారు. ఆలయ పూజారి పల్లి రామ్మోహన్ ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించగా కొత్తపల్లి హరీశ్ అన్నదానం చేశారు. అభిషేక సమన్వయ కర్త వినోద్‌కుమార్ మహావాది, మోహన్‌శర్మ, తనుగుల విజయకుమార్, పురుషోత్తం, బలరాం, మారుపాక శ్రీకాంత్, పల్లి రాము, ప్రసాద్ ఉన్నారు.

పాఠశాలలో బోర్‌వెల్ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న సారయ్యగౌడ్

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని గంగారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఊశన్నపల్లె ప్రాథమిక పాఠశాలలో బోర్‌వెల్ మంజూరు కాగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ఆదేశాల మేరకు మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ శుక్రవారం పనులు ప్రారంభించారు. పెగడపల్లిలో శ్రీరాంసాగర్ కాలువ పూడికతీత పనులను సారయ్యగౌడ్ ప్రారంభించారు. హెచ్ఎం సమ్మయ్య, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

రొంపికుంట పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

కమాన్‌పూర్: మండలంలోని రొంపికుంట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసి తీసుకొచ్చిన వివిధ రకాల ఆహార పదార్థాలు విక్రయించగా విద్యార్థులు, టీచర్లు కొనుగోలు చేశారు. హెచ్ఎం సత్యనారాయణ, నవత, సంతోష్, వనిత పాల్గొన్నారు.

విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

- భద్రత తనిఖీ బృందం కన్వీనర్ ఎస్.డీ.హబీబ్ హుస్సేన్



మాట్లాడుతున్న హబీబ్ హుస్సేన్

రామగిరి: భూగర్భ గనుల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు అనుక్షణం అప్రమత్తతతో విధులు నిర్వహించాలని భద్రత తనిఖీ బృందం కన్వీనర్ ఎస్.డీ.హబీబ్ హుస్సేన్ అన్నారు. 55వ వార్షిక భద్రత పక్షోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం కార్పొరేట్ సేఫ్టీ విభాగం జీఎం చింతల శ్రీనివాస్‌తో కలిసి ఏపీఏ గనిలో పర్యటించారు. ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు అధికారులు స్వాగతం పలికారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గనికి సంబంధించిన పని ప్రదేశాలను, గని ఉత్పత్తి వివరాలను తనిఖీ బృందానికి వివరించారు. అనంతరం భూగర్భగనిలోకి వెళ్లి పనిస్థలాల్లో చేపడుతున్న భద్రతా చర్యలను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఆర్జీ రీజియన్ సేఫ్టీ జీఎం కె.హెచ్.ఎస్.గుప్తా, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ప్రాజెక్టు ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఎస్‌వోటూ జీఎం బండి సత్యనారాయణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం.రామ్మోహన్, ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ప్రాజెక్టు ఇంజనీర్ టి.రఘురాం, మేనేజర్ జనార్దన్, సేఫ్టీ ఆఫీసర్ రమేశ్, వార్షిక భద్రతా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికపై క్షేత్ర పరిశీలన



రామగుండం: పరిశీలిస్తున్న ఎంపీడీవో అలీం



కమాన్‌పూర్: సర్వే చేస్తున్న అధికారులు

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని ఎల్లంపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక సర్వేను శుక్రవారం ఎంపీడీవో ఎంఏ.అలీం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లబ్ధిదారుల ఎంపికలో ప్రభుత్వం పేర్కొన్న నిబంధనలకు లోబడి ఉన్నవారినే లబ్ధిదారులుగా గుర్తించాలని కార్యదర్శులకు సూచనలు చేశారు.

కార్యదర్శులు ఇంటింటా సర్వే చేయాలి

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులు, గ్రామ ప్రత్యేక అధికారులతో ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారందరి జాబితా సిద్ధం చేసి ఉంచామని, గ్రామ కార్యదర్శులు తీసుకెళ్లి ఇంటింటా సర్వే చేయాలని ఆదేశించారు. ఈ నెల 31 వరకు సర్వే పూర్తి చేయాలన్నారు. తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీవో సమ్మిరెడ్డి తదితరులు ఉన్నారు.

ముత్తారం: ముత్తారం ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులకు నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో సురేశ్ మాట్లాడారు. మండలంలో 8647 ఇందిరమ్మ దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మండల పంచాయతీ అధికారి గోవర్ధన్ ఉన్నారు. ముత్తారంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ఎంపీడీవో సురేశ్, తహసీల్దార్ సుమన్ పాల్గొన్నారు.

కమాన్‌పూర్: మండల కేంద్రంలో ఇందిరమ్మ పథకంలో గృహాల లబ్ధిదారులను ఎంపిక చేయడం కోసం అధికారులు శుక్రవారం సర్వే చేపట్టారు. ఎంపీడీవో లలిత, ఎంపీవో భాస్కర్, పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్ ఉన్నారు.

నాన్‌టీచింగ్ వర్కర్స్ వేతనాలు పెంచాలి



నిరసన తెలుపుతున్న నాన్‌టీచింగ్ వర్కర్స్

రామగుండం: కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న నాన్‌టీచింగ్ వర్కర్స్‌కు కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని ప్రగతిశీల కేజీబీవీ నాన్‌టీచింగ్ వర్కర్స్ అసోషియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని కుందనపల్లి కేజీబీవీ పాఠశాల గేటు ఎదుట శుక్రవారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు నరేశ్, కేజీబీవీ నాయకురాలు శోభ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నాన్ టీచింగ్ వర్కర్స్‌ను రెగ్యులరైజ్ చేసి పనికి తగిన వేతనం చెల్లించాలని కోరారు. జిల్లా నాయకులు ఎడ్ల రవికుమార్, మండల నాయకులు లలిత, జయశ్రీ, శ్రీజ, మధునమ్మ, సరోజన, అరుణ, లక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ టోర్నమెంట్‌లో విద్యార్థుల ప్రతిభ

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్ ఆదర్శ విద్యాలయం విద్యార్థులు సీఎం కప్ టోర్నమెంట్‌లో సత్తాచాటి పథకాలు సాధించారు. జూలపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో ఆదర్శ విద్యలయం విద్యార్థులు కె.కావ్య, సీహెచ్.మహేశ్, జి.సింధు ఖోఖోలో గోల్డ్‌మెడల్, పి.రఘు, కె.కావ్య కబడ్డీలో గోల్డ్‌మెడల్, జి.అనుషిక్ కుమార్ కబడ్డీలో సిల్వర్, పి.శృతి వాలీబాల్‌లో సిల్వర్, విగ్నేష్ ఖోఖోలో సిల్వర్ మెడల్‌లు సాధించి జిల్లాస్థాయికి ఎంపియ్యారు. ఎంపికై న విద్యార్థులను ప్రిన్సిపాల్ సాదుల్, పీడీ నాగరాజు, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎలిగేడు: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సీఎం కప్ క్రీడాపోటీలను ఎంపీడీవో భాస్కర్‌రావు ప్రారంభించారు. ముగింపు కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి రమేశ్‌నాయక్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంఈవో నరేంద్రచారి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం గంద్ర దేవేందర్‌రావు, ధూళికట్ట పీడీ శ్రీకాంత్, మండల ఎస్‌జీఎఫ్ కన్వీనర్ పీడీ ప్రణయ్ పాల్గొన్నారు.

రామగిరి: జేఎన్టీయూ కళాశాలలో నిర్వహించిన సీఎం కప్ ముగింపు వేడుకల్లో ఎంపీడీవో శైలజారాణి పాల్గొని జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డితో కలిసి బహుమతులు ప్రదానం చేశారు. ఎంపీవో ఉమేశ్, ఎంఈవో కొమురయ్య, పీడీ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మంథని: మంథని విద్యుత్ ఉపకేంద్రంలో శనివారం ఉదయం 8గంటల నుంచి 9.30 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రాజేశ్ తెలిపారు. విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మతు పనుల నేపథ్యంలో సరఫరా ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ధర్మారం మండలంలో..

ధర్మారం: మండలంలోని ధర్మారం, కొత్తూరు విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో మరమ్మతు దృష్ట్యా ఈనెల 14న మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 4:30 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ధర్మారం సబ్‌స్టేషన్ అదనపు సహాయక ఇంజనీర్ మహమ్మద్ ఖాసీం తెలిపారు. ప్రతి నెలా రెండో శనివారం మరమ్మతు పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

కమాన్‌పూర్‌లో..

కమాన్‌పూర్: మండలంలోని కమాన్‌పూర్, రొంపికుంటలోని విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 10 గంటల నుంచి 12 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ అశోక్ తెలిపారు.

పుట్నూర్ సబ్‌స్టేషన్ పరిధిలో..

పాలకుర్తి: మండలంలోని పుట్నూర్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9గంటల నుంచి 11 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మండల ట్రాన్స్‌కో అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనుల దృష్ట్యా సబ్‌స్టేషన్ పరిధిలోని పుట్నూర్, గుడిపల్లి, జయ్యారం, కుక్కలగూడుర్ గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

• క్షయపై అవగాహన

కమాన్‌పూర్: క్షయ నిర్మూలనపై మండలంలోని రొంపికుంటలో వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. వంద రోజుల్లో క్షయ ఎలిమినేషన్ అంతం చేయాలన్న లక్ష్యంతో వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గ్రామగ్రామాన మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య పరీక్షలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సీహెచ్‌వో శ్రీనివాసరెడ్డి, ఎస్‌టీఎస్ వరలక్ష్మి, సల్మాబేగం, శారద, శైలజ, శ్యామల, రాజేశ్వరి పాల్గొన్నారు.

• ఆయిల్‌పామ్ సాగుతో ఆర్థికంగా ఎదగాలి

ఎలిగేడు: రైతులు వరిపంటకు బదులుగా ఆయిల్‌పామ్ పంటసాగు చేసి ఆర్థికంగా ఎదగాలని మండల వ్యవసాయశాఖ అధికారి ఎం.ఉమాపతి అన్నారు. మండలంలోని లాలపల్లి రైతులకు శుక్రవారం ఆయిల్‌పామ్‌సాగుపై అవగాహన కల్పించారు.

• విద్యార్థులకు క్రీడాదుస్తుల పంపిణీ

మంథని: మంథని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు పీపుల్స్ బృందం (వాట్సాప్ గ్రూపు) శుక్రవారం క్రీడాదుస్తులు పంపిణీ చేసింది.

• ఇంగ్లిష్ నోట్‌బుక్స్ పంపిణీ

సుల్తానాబాద్: పట్టణంలోని శ్రీవాణి డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు సీనియర్ ఆంగ్ల అధ్యాపకులు, హమ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు ధనపురి సాగర్ ఇంగ్లిష్ నోట్‌బుక్స్ అందజేశారు. కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ కమలాకర్‌కు అందజేశారు. దూరప్రాంత విద్యార్థులు ఎవరైనా ఈ నోట్స్ పొందడానికి 88855 49467 నంబర్‌కు వాట్సాప్ ద్వారా వారికి పీడీఎఫ్ రూపంలో పంపిస్తామని పేర్కొన్నారు.

• అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

సుల్తానాబాద్: అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరని మెప్మా ఆర్పీల సంఘం జిల్లా అధ్యక్షురాలు కావూరి శారద, నాయకురాలు స్వర్ణలత అన్నారు. శుక్రవారం ఉదయం చలో అసెంబ్లీ కార్యక్రమానికి మెప్మా ఆర్పీలు పిలుపునివ్వగా పెద్దపల్లి, సుల్తానాబాద్, గోదావరిఖని, మంథని మెప్మా ఆర్పీలు బస్సులో వెళ్తున్నారన్న సమాచారం అందుకున్న పోలీసులు వారిని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని రేణికుంట టోల్‌గేట్ వద్ద అడ్డుకొని సుల్తానాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మెప్మా ఆర్పీలు మాట్లాడుతూ తమ సమస్యలు మంత్రులకు విన్నవించేందుకు వెళ్తుండగా అక్రమంగా అరెస్టు చేసి తీసుకురావడం ఏంటని ప్రశ్నించారు. ఆర్పీలకు గౌరవ వేతనం అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా కోశాధికారి బ్రాహ్మణులపల్లి స్వర్ణలత, రాజకుమారి, సుల్తానా, జమున, సరోజన, స్వాతి, వసుధ, మంజుల, శ్రావణి, రేణుక ఉన్నారు.

నేడు క్వార్టర్ల కౌన్సెలింగ్ నిర్వహిస్తాం

గోదావరిఖని: స్థానిక శివాజీనగర్, హనుమాన్‌నగర్ క్వార్టర్లలో నివాసముంటున్న 19 ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారని, వారందరికీ ఈనెల 14న కౌన్సెలింగ్ నిర్వహించి క్వార్టర్లు కేటాయిస్తామని ఆర్జీ–1 డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. వారంరోజుల్లోగా నివాసయోగ్యమైన క్వార్టర్లు తీసుకుంటామని తెలిపారని, వారిందరికీ క్వార్టర్ల అలాట్‌మెంట్ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 31వరకు గడువు ఉందని ప్రచారం చేస్తున్నారని, దీనిపై స్పష్టత ఇస్తూ ఈనెల 14న సాయంత్రం 4గంటలకు కౌన్సెలింగ్ నిర్వహించి క్వార్టర్లు కేటాయిస్తామన్నారు. వారందరూ కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని కోరారు. ఒకవేళ వారు క్వార్టర్ తీసుకోకపోతే ఈ విషయాన్ని యాజమాన్యం హైకోర్టుకు నివేదిస్తుందన్నారు.

బాలికల రక్షణ కోసమే షీటీం పనిచేస్తుంది

సుల్తానాబాద్: బాలికలు, విద్యార్థినుల రక్షణ కోసం షీటీంలు పనిచేస్తాయని షీటీం ఇన్‌చార్జి ఏఎస్సై మల్లన్న అన్నారు. పట్టణంలోని వివేకానంద హైస్కూల్ జూనియర్ కళాశాలలో శుక్రవారం షీటీం అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళల రక్షణ కోసం ప్రతీరోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో, కాలేజీల వద్ద షీటీం నిరంతర నిఘా ఉంటుందన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే 63039 23700 నంబర్‌కు సమాచారం అందించాలన్నారు. షీటీం సభ్యురాలు స్నేహలత, కరస్పాండెంట్ రవీందర్, ప్రిన్సిపాల్ సాయికిరణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మోడల్ ప్రిన్సిపాల్‌కు డాక్టరేట్

ముత్తారం: మండలంలోని ధర్యపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కేసరి సంతోష్‌కుమార్ ఉస్మానియా యూనివర్సిటీ ఆంగ్ల విభాగంలో డాక్టరేట్ పట్టా పొందారు. ఇంగ్లీషు లాంగ్వేజీ టీచింగ్‌పై ప్రొఫెసర్ కొండ నాగేశ్వర్‌రావు పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టర్ పట్టా వచ్చినట్లు ఆయన తెలిపారు. డాక్టరేట్ పట్టా పొందిన సంతోష్‌కుమార్‌ను వైస్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి, స్థానిక ఉపాధ్యాయులు సన్మానించారు.

రైస్‌మిల్లర్లు సహకరించడం లేదు

రామగిరి: ధాన్యం కొనుగోలు కేంద్రంలోని తూకం వ్యత్యాసాలపై రైతుల అనుమానాలు నివృత్తి చేయడానికి జిల్లాలోని రైస్‌మిల్లర్లు సహకరించడం లేదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతియాదవ్ ఆరోపించారు. నాగెపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు ఆందోళన చేస్తుండటంతో శుక్రవారం ఆయన వారి వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సెంటర్‌లో తూకం వేసే కాంటా విషయంలో రైతులు అనమానం వచ్చి వేరే యంత్రంతో తూకం వేయగా వ్యత్యాసం కనిపించిందన్నారు. నిర్వాహకులను ప్రశ్నిస్తే తమ తప్పిదం కాదన్నారని, కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో జరిగిన వ్యత్యాసంపై కలెక్టర్ విచారణ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లి రైతుల పక్షాన పోరాటం చేస్తామన్నారు. మండల అధ్యక్షుడు రొడ్డ బాపన్న, మాజీ ఎంపీటీసీ తీగల సమ్మయ్య, నాయకులు రొడ్డ కుమార్, రంగం దశరథం, నాడెం శ్రీనివాస్ పాల్గొన్నారు.

బదిలీ టీచర్లకు సన్మానం

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని తారుపల్లి జెడ్పీ హైస్కూల్ నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు పెడిపెల్లి చంద్రమోహన్, రాజు, కరుణకు గ్రామస్తులు శుక్రవారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి సన్మానం చేశారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు చంద్రమోహన్ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ టీషర్టులు అందజేశారు. హెచ్ఎం శ్యాంసుందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఆగయ్య, సత్యప్రకాశ్, రమాదేవి, స్వరూప, రాజమౌళి, పేరెంట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపిక



అభినందిస్తున్న కరస్పాండెంట్ ఇస్మాయిల్

పాలకుర్తి: మండలంలోని జీడీనగర్‌లోని యూనివర్సల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సీనియర్ బేస్‌బాల్ పోటీలకు ఎంపికై నట్లు పాఠశాల పీఈటీ సంతోష్ తెలిపారు. ఇటీవల గోదావరిఖని డిగ్రీ కళాశాలలో జరిగిన సీనియర్ బేస్‌బాల్ పోటీల్లో పాఠశాల విద్యార్థులు ఆదిత్య వర్మ, శివరామ్, శ్రీచరణ్‌చారి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 14, 15 తేదీల్లో మహబూబాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని సంతోష్ పేర్కొన్నార. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్, హెచ్ఎం.అఫ్జల్ అభినందించారు.



కమాన్‌పూర్: మంథని-పెద్దపల్లి ప్రధాన రహదారి రంగాపూర్ ఎల్లమ్మ ఆలయం సమీపంలో ఎండిపోయిన చెట్టు ప్రమాదకరంగా ఉంది. పూర్తిగా ఎండిపోయిన చెట్లకొమ్మలు కిందపడే స్థితిలో ఉన్నాయి. రహదారి వెంట ప్రయాణం చేసే వాహనదారులు చెట్టును చూసి భయపడుతున్నారు. చిన్నపాటి గాలివస్తే చెట్టు రహదారిపై పడితే ప్రమాదం జరుగుతుందని వాహనదారులు అంటున్నారు. ఎలాంటి ప్రమాదం జరగకముందే చెట్టును సంబంధిత అధికారులు తొలగించాలని కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

ప్రమాదాల్లేని సింగరేణిగా తీర్చిదిద్దాలి



రోలింగ్ షీల్డ్ అందజేస్తున్న సేఫ్టీ కమిటీ కన్వీనర్ భైద్యా, ఆర్జీ–2 జీఎం వెంకటయ్య

గోదావరిఖని: పనిస్థలాలపై అవగాహనతో ముందుకు సాగి ప్రమాదాల్లేని సింగరేణిగా తీర్చిదిద్దాలని సేఫ్టీ కమిటీ కన్వీనర్ డి.భైద్యా, ఆర్జీ–2 జీఎం బి.వెంకటయ్య అన్నారు. ఓసీపీ–3 కృషిభవన్‌లో శుక్రవారం జరిగిన రక్షణ పక్షోత్సవాలకు వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విధుల్లో సమయపాలన పాటిస్తూ ప్రతీఒక్కరు రక్షణతో ముందుకు సాగి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని సూచించారు. రక్షణపై అవగాహనతో విధులు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా రక్షణపై నిర్వహించిన నాటిక ఆకట్టుకుంది. అనంతరం సీపీఆర్ గురించి కార్మికులకు సేఫ్టీ కమిటీ కన్వీనర్ వివరించారు. ప్రాజెక్టు అధికారి మధుసూదన్, ఏరియా ఇంజినీర్ నర్సింహారావు, ఎస్‌వోటూ జీఎం సంతోష్‌కుమార్, ప్రాజెక్టు ఇంజినీర్ రాజాజీ పాల్గొన్నారు.

ఆర్జీ–2 వీటీసీలో..

రక్షణ పక్షోత్సవాలను ఆర్జీ–2 ఏరియా వీటీసీలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రక్షణకు సంబంధించిన తనిఖీలు నిర్వహించారు. ఆర్జీ–2 జీఎం వెంకటయ్య, కమిటీ కన్వీనర్ కోటిరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఉత్పత్తి లక్ష్యం సాధిస్తేనే సంస్థకు ఉజ్వల భవిష్యత్



గనికి రోలింగ్ షీల్డు అందజేస్తున్న అధికారులు

గోదావరిఖని: వార్షిక ఉత్పత్తి లక్ష్యాలు సాధిస్తేనే సంస్థకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని కార్పొరేట్ సేఫ్టీ కమిటీ కన్వీనర్ సైదులు అన్నారు. జీడీకే–2, 2ఏ గనిపై నిర్వహించిన రక్షణ పక్షోత్సవాల్లో శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం కార్మికులతో రక్షణ ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఆరెల్లి పోశం, ప్రాజెక్టు అధికారి కె.చంద్రశేఖర్, ఎస్‌వోటూ జీఎం గోపాల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు. రక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన గనిలోకి దిగి రక్షణ చర్యలను తనిఖీ చేశారు.

భద్రతతో కూడిన ఉత్పత్తిపై దృష్టిసారించాలి



మాట్లాడుతున్న జీఎం సుధాకర్‌రావు

గోదావరిఖని: ఉత్పత్తి వ్యయాన్ని తగ్గిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని ఆర్జీ–3 జీఎం ఎన్.సుధాకర్‌రావు ఆదేశించారు. ఓసీపీ–1 సైటాఫీస్‌లో శుక్రవారం నిర్వహించిన మల్టీ డిపార్ట్‌మెంట్ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, యంత్రాలు పూర్తిస్థాయిలో వినియోగించి, భద్రతతో కూడిన ఉత్పత్తిపై దృష్టి సారించాలన్నారు. నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ, అంకితభావంతో పని చేయాలన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగుల నుంచి పలు సూచనలు, సలహాలు స్వీకరించారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, డీటీరావు, జి.వెంకటస్వామి, ఏరియా ఇంజనీర్ శేఖరబాబు, ఎస్‌వోటూ జీఎం రఘుపతి, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ప్రాజెక్టు అధికారి రాజశేఖర్, మేనేజర్ ఉదయ్‌హరిజన్ పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డుకు నగదు పురస్కారం



నగదు పురస్కారం అందిస్తున్న జీఎం వెంకటయ్య

గోదావరిఖని: విధి నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరించి సంస్థ సిమెంట్ బస్తాలను తరలిస్తుండగా పట్టుకున్న సెక్యూరిటీగార్డు నీలం రవిని ఆర్జీ–2 జీఎం బండి వెంకటయ్య నగదు బహుమతి అందజేశారు. కాంట్రాక్టర్ ఆధీనంలో ఉన్న 15 సిమెంట్ బస్తాలను యైటింక్లయిన్‌కాలనీ టీవన్-65 క్వార్టర్ నుంచి తరలిస్తుండగా పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా జీఎం బండి వెంకటయ్య మాట్లాడుతూ సంస్థ ఆస్తుల పరిరక్షణలో ప్రతీఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎస్‌వోటూ జీఎం ఎం.రాముడు, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, సెక్యూరిటీ అధికారి షరీఫ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వైద్యశిబిరం

రామగుండం: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వైద్యసేవలు అందించారు. ఇందులో భాగంగా వందమంది విద్యార్థులకు డాక్టర్ బి.మహేశ్, డాక్టర్ కీర్తన వైద్యసేవలు అందించారు. వైద్య శిబిరంలో ప్రిన్సిపాల్ సీహెచ్.మోహన్‌తో పాటు కళాశాల అధ్యాపకుల బృందం పాల్గొన్నారు.